# DEPARTMENT OF HISTORY
# STUDENT STUDY PROJECT

Name of the Lect. : Sri. Gangaram

Year: 2020 – 2021.

| S.No | Name of the Student | Project Name | Group & Year |
|---|---|---|---|
| 1. | R. Aravind | History of Siddula gutta | IInd Year B.A (H.E.P) |
| 2. | M. Abhilash | History of Siddula gutta | IInd Year B.A (H.E.P) |
| 3. | G. Gangaprasad. | History of Siddula gutta | IInd Year B.A (H.E.P) |
| | | | |
| | | | |

PRINCIPAL
Govt. Degree College.
ARMOOR-503 224
Dist: Nizamabad.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్మూర్

## చరిత్ర విభాగం

## స్టడీ ప్రాజెక్ట్

[2020 - 2021]

# గొద్దుల గుట్ట, తిర్యాణి చరిత్ర

ఆర్. అరవింద్

BA [HEP] - II nd yr

ఎమ్. అభిలాష్

BA [HEP] - II nd yr

జి. గంగాప్రసాద్

BA [HEP] - II nd yr.

# ఆర్మూర్ నవనాథ సిద్ధులగుట్ట విశిష్టత :-

నవనాథ సిద్ధులగుట్ట అనేది చాలా పురాతనమైనది. అలాగే ఈ ఆలయం తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా కేంద్రానికి 25 కి.మీ దూరంలో సిద్ధులగుట్ట ఉంటుంది. ఇక్కడ నవనాథులు తపస్సు చేసిన మహిమాన్విత ప్రదేశం.

* సహజసిద్ధమైన అందాలతో ఆకర్షిస్తున్న సిద్ధులగుట్ట.

సిద్ధుల గుట్టపైకి నుంచి చూస్తే క్రింద ఉన్న ఊరు, ఇండ్లు, చెట్లు, దూరంగా కనిపించే చెరువు చాలా అందమైన ప్రకృతి చిత్రంలా అద్భుతంగా కనిపిస్తుంది. అలాగే కొండల మధ్య సహజసిద్ధమైన అందాలు, అద్భుత పరిసర గుహలు. అలరించిన అద్భుతమైన దేవాలయాలు కనిపిస్తాయి.

* సిద్ధులగుట్టపై నిర్మించిన ప్రాచీన ఆలయం అలాగే శివాలయం 100 ల ఏళ్ళ కాలం నిర్మించబడినవి.

## ఆలయ ప్రత్యేకతలు :-

సిద్ధుల గుట్ట మెరుగ ఉండే నల్లని బండరాళ్ళు ఎవరో మహా శిల్పులు చెక్కినట్లు కనువిందుగా కనిపిస్తుంటాయి. అలాగే సిద్ధులగుట్టపై శివలింగాన్ని ప్రతిష్ఠించిన వాళ్ళు నవనాథులు.

కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టిన ప్రభుత్వం.

## ఆర్మూరు సిద్ధులగుట్ట గూర్చి వివరించి రాయడం

శ్రీ నవనాథ సిద్ధేశ్వర ఆలయాన్ని సిద్ధులగుట్టగా పిలిచే, ఈ ఆలయం తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ టౌనుకి 26 కి.మీ ల దూరంలో ఉన్న ఈ గుట్ట ప్రత్యేకత ఏంటంటే పూర్వం ఇక్కడికి తొమ్మిది మంది సిద్ధులు వచ్చారట. వారి పేర్లు 1) మత్స్యేంద్రనాథ్ 2) ఘోరక్ నాథ్ 3) జలంధర్ నాథ్ 4) కానిఫానాథ్ 5) చరపటానాథ్ 6) నాగ్‌నాథ్ 7) బద్రినాథ్ 8) రేవణానాథ్ 9) అడబంగనాథ్‌లు. వీరు గుట్టల్లో మరుగుజ్జం రూపంలో ధ్యానం చేసారని చరిత్ర చెబుతుంది. ఉత్తర భారత-దేశం నుంచి ఆరుగురు, దక్షిణ భారతదేశం నుంచి ముగ్గురు సిద్ధులవల్లే ఈ ప్రాంతానికి ఆర్మూర్ అని పేరు వచ్చింది. ఈ నవనాథుల్లో ప్రముఖుడు మత్స్యేంద్రనాథ్. మత్స్యేంద్రనాథ్ విష్ణు స్వరూపం, ఘోరక్‌నాథ్ శివరూపంగా కొలుస్తారు. ఈ తొమ్మిది మంది శ్రీకృష్ణుని అనుగ్రహం వల్ల జన్మించిన వారాయ-ణులు కలియుగంలో తొమ్మిది మంది నవరత్నాలుగా జన్మించారని చరిత్ర చెబుతుంది. నవనారాయణాంశ సంభూతులు ఈ నవ-నాథులు. ఈ నవనాథులను ఇంకో విధంగా వృషభ చక్రవర్తి 100 మంది కుమారుల్లో నారాయణాంశ కలిగిన తొమ్మిది మందే ఈ నవనాథులు. దత్తాత్రేయస్వామికి భక్తులు, నాథసంప్రదాయాన్ని అనుసరించేవాళ్ళు, శ్రీపాదశ్రీవల్లభులు అజ్ఞ+ మేరకు శ్రీకృష్ణ అవతారంలో చేసిన వాగ్దాన ప్రకారం భూమి మీద అవతరించారు అని ఇలా వీరి గురించి రకరకాలుగా చెప్తుంటారు.

## ఈ ఊరికి నవనాథపురం మరియు ఆర్మూర్ అని పేర్లు వచ్చిన తీరు గూర్చి వివరణ :-

ఈ ఆర్మూర్ పట్టణానికి పూర్వం నవనాథపురం అనే పేరు ఉండేది. నవనాథులు తపస్సు చేసిన మహిమాన్విత ప్రదేశం. దీని చుట్టూ ఊరు ఏర్పడటంతో నవనాథపురంగా పేరు వచ్చింది. ఆర్మూర్‌గా ఈ ప్రాంతానికి పేరు రావడం వెనుక ఒక వింతైన కథ ఉంది. అదే ఈ నవనాథులు ఉత్తరం నుండి ఆరుగురు, దక్షిణం నుండి ముగ్గురు నవనాథులు వచ్చి ఇక్కడ హడావుడిగా తపస్సు చేశారట. అలా ఆరు, మూడు జనవాడుకలో ఆర్మూర్‌గా స్థిరపడింది. ఇలా ఈ ఊరికి ఈ పేర్లు వచ్చాయి.

## సిద్ధుల గుట్ట గూర్చి వివరణ మరియు దాని ప్రాముఖ్యత :-

సహజసిద్ధంగా ఏర్పడిన నవనాథ సిద్ధుల గుట్టలో శివాలయం, హనుమ, సీతారామాలయం, గుట్టపై జీవకోనేరు, గుహాలోపల శివాలయంలో పాలగుండం ఉన్నాయి. సిద్ధేశ్వరుని విగ్రహం, శివలింగం ఇక్కడ కనిపిస్తాయి. కాశీలో ఉన్నటువంటి అమ్మవారు ఇక్కడ అన్నపూర్ణాదేవి స్వరూపంలో కొలువై ఉన్నారు. దేవాలయ ప్రారంభంలో కనిపించే నవనాథ సిద్ధుల వెనుకవైపు శివుడు, విష్ణుమూర్తుల నిలువెత్తు విగ్రహాలు కనిపిస్తాయి. ఇవి ఈ క్షేత్రాన్ని హరిహర క్షేత్రం అని చెప్పకనే చెప్తాయి. ప్రారంభం నుండి కొండ వరకు అడుగడుగున విశేషాల నిలయం. ప్రారంభంలో దర్శనమిచ్చే సిద్ధేశ్వర విగ్రహాలతో పాటు ఇక్కడ కొండ మొదటి

ప్రారంభం నుండి కొండ వరకు అడుగడుగున శిల్పాల నిలయం ప్రారంభంలో దక్షిణామూర్తి సిద్ధేశ్వర విగ్రహాలతో పాటు ఇక్కడ కొండ మొదట నవనాథులు స్థాపించిన క్షేత్రం కాబట్టి నవనాథపురం అంటారు ఇది ఈ క్షేత్రాన్ని హరిహరక్షేత్రం అని చెప్పినట్లు చెప్తాయి. దక్షిణ భారత దేశం లోని పురాతన దేవాలయాలు గూర్చి ఉన్న శిలాగారమైన ప్రదేశం సిద్ధుల గుట్ట. గుట్ట వెనుక మార్గం నుండి నవనాథుల విగ్రహాలు, మరియు పెద్దమ్మగుడి మరియు వినాయకుని విగ్రహం ఉంటుంది. నవనాథుల తపస్సు ద్వారా ఏర్పడిన లింగం ఈ సిద్ధేశ్వర వారి ప్రతిష్ఠ ద్వారా సిద్ధి పొందడానికి వారు ఈ లింగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కాబట్టి, ఈ ఆలయం నవనాథ సిద్ధేశ్వర ఆలయం అని ప్రసిద్ధి. ఈ నవనాథులు ప్రతిష్ఠించిన లింగంతో పాటు ఇక్కడ మత్స్యేంద్రనాథ ప్రతిష్ఠించిన మహిమాన్విత లింగం కూడా ఇక్కడ మనకు కనిపిస్తుంది.



బుద్ధ గణపతి విగ్రహం మనకు ఆలయంలో వెనుక మార్గంలో వెళ్ళినప్పుడు ఈ విగ్రహం కనిపిస్తుంది.

శ్రీకృష్ణుని అనుగ్రహం వల్ల జన్మించిన నారాయణులు కలియుగంలో నవనాథులుగా జన్మించారని చరిత్ర చెప్తుంది. ఈ నవనాథులు మరుగుజ్జురూపంలో తపస్సు చేసారు. అప్పుడు పూర్వ నవనాథపుర

భాగంలో సిద్ధేశ్వరుని పాదాలు ఇక్కడ పవిత్రంగా వెలిశాయి. ఇవే నవనాథుల పాదాల గుర్తుగా ప్రసిద్ధి. ఈ ఆలయం ఎంతో పురాతనమైనది. ఈ కొండలు పెద్ద నల్లని రాతి గుండ్లు ఒకే దగ్గర చేరినవిగా కనిపిస్తాయి. దీని విశేషం ఏమిటంటే ఈ గుడిలో లోతుగా ఓ కొండ ఉంటుంది దాంట్లో శివలింగం వెలిసి ఉంటుంది. ఈ లింగంతో పాటు మత్స్యేంద్రనాథుడు ప్రతిష్ఠాపించేసిన ప్రత్యేక లింగం కూడా దర్శనమిస్తుంది. సాక్షాత్తు నవనాథులు తపోనిష్ఠ ద్వారా ఏర్పరించినటువంటి, పూజించిన లింగం.



నవనాథులు సాక్షాత్తుగా తమ తపోనిష్ఠ ద్వారా ఏర్పరచినటువంటి, పూజించినటువంటి లింగం ఈ చిత్రంలో కనిపిస్తుంది.

సిద్ధులగుట్ట ద్వారం 3 అడుగులు ఉంటుంది. దీని బయటికి వెళ్ళే దారి వద్ద నల్లని కొండ ఉంటుంది, అది రామాలయం, జీవకోనేరుకు దారి తీస్తుంది. ఈ ఆలయంలో శివుడిని మూలదేవుడిగా పూజిస్తారు. ఇక్కడ శివాలయంతో పాటు రామాలయం కూడా ఉంది. అయోధ్య నుండి వచ్చిన ఓ రామభక్తుడు శివాలయంతో పాటు రామాలయమూ నిర్మిస్తే బాగుంటుందని, రామాలయాన్ని 1960 ప్రాంతంలో రాఘవ-దాస్ మహారాజ్ అనే భక్తుడు రామాలయాన్ని నిర్మించి, కోనేరు త్రవ్వ-ంచారు. అలాగే ఇరువైన బావిని కూడా త్రవ్వించారు. ఆ బావిలో నీళ్ళు పుష్కరాలు ఎండిపోయినా ఈ నీళ్ళు మాత్రం అలాగే ఉంటాయని అందరూ చెప్తుంటారు. ఈ నీళ్ళని వచ్చిన వాళ్ళంతా కూడా ఔషధ జలంగా స్వీకరిస్తారని ఇక్కడివారు చెప్పారు. అలాగే ఈ భక్తుడు

## జీవకోనేరు :-

ఈ ఆలయంలోని ప్రాకారంలోని వెనకాల చిన్న కోనేరు ఉంటుంది. ఆ కోనేరునే సిద్ధ కోనేరుగా జీవకోనేరుగా పిలుస్తారు



అందులో శ్రావణమాసంలో వెళ్తారు. శ్రావణ మాసం నుంచి నీళ్లు వైశాఖ మాసం వరకు అందులో నిలువగా ఉంటాయి ఆ. నీళ్ల యొక్క జలాన్ని తీసుకొని అభిషేకం గాని ప్రత్యేక పూజల తోటి ఈ జలాన్ని ఉపయోగిస్తారు. ఈ కోనేరులో భక్తులు తమ కోరికలు నెరవేరడానికి కానుకలు ఈ జీవకోనేరులో సమర్పించి దేవుని వేడుకుంటారు

## ఆలయ ప్రత్యేకతలు మరియు వేడుకలు పండుగలు గూర్చి :-

ఇక్కడ ఉన్న ప్రత్యేకత ఏంటంటే కొండ మీద పువ్వులను తెంపుతారు దేవుడికి సమర్పించుకునేవారు ఎవ్వరూ కొత్త పువ్వులను సమర్పించవు కావాల్సి. ఇక్కడున్న ఇంకో ప్రత్యేకత ఏంటంటే ఎండాకాలంలో కూడా ఇక్కడ బావిలో మరియు కోనేరులో నీళ్ళు ఉంటాయి కొండ కింద ఉన్న ప్రాంతాలలో నీటి కరువు వచ్చినా గుట్ట మీద మాత్రం ఎప్పుడూ నీటి కరువు రాలేదు. దాన్ని భాగంలో సిద్ధేశ్వర పాదాలు ఇక్కడి పవిత్రతను తెలియజేస్తుంది. ఇదే నవనాథులుగా ప్రసిద్ధి గాంచింది. ఈ ఆలయం ఎంతో పురాతనమైనది. ఈ కొండల పెద్దదైన పెద్ద రాతి బండలు అవి అన్ని దగ్గరగా ఉంటాయి

ముఖ్యంగా శివరాత్రి, శ్రీరామనవమి వంటి పర్వదినాల్లో వచ్చే లక్షలాది మంది భక్తులకు ఆహారం పెట్టి సంతర్పణలను చేస్తున్నారు




ఇక్కడ ఆలయ విశిష్టతలో ప్రతి సోమవారం కూడా రుద్రాభిషేకం జరుగుతాయి సోమవారము, మంగళవారము, ఆదివారము నాడు భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తారు. అలాంటి రోజులలో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు

గుట్ట పైనా శివాలయం, ఆంజనేయస్వామి ఆలయం, రామాలయం, జీవ కోనేరు., పాలగుండం మరియు మోక్ష స్తంభము ఉన్నాయి గుహాలోపల శివాలయం ఉంటుంది. ఇక్కడికి దర్శనానికి వస్తే భక్తులకు చాలా సమయం పడుతుంది. ఇది మన కాలంలో మన కళ్ళముందు మనకు అతి దగ్గరలో ఉన్న అద్భుతమైన ప్రముఖ తమైన ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం ఈ. సిద్దుల గుట్ట విశేషాలు ఎన్నో ఉన్నాయి ఇన్నేళ్లుగా మరుగుపడ్డ ఈ క్షేత్రం ఇటీవల్లె కాలంలోనే ప్రాచుర్యంలోకి వచ్చింది. పురాతన ఆనవాళ్లతో వైభవాలతో ఇప్పటికీ కూడా అలరారుతుందని చెప్పవచ్చు.

అందరూ విచిత్రంగా చెప్పుకుంటారు. అలాగే ఇక్కడి పరిసరాలు ప్రకృతి, నల్ల రాతి గుండ్లు ఉండాలు. మన కాళ్ళక్రింది ఒక స్వర్గాన్ని అనిపించే ఊరు. ప్రకృతి ఒక్కసారి వచ్చిన వారిని మళ్ళీ వచ్చేలా చేస్తుంది. ఇక్కడి కొండలు అన్నీ ట్రెక్కింగ్‌కు అనుకూలంగా అన్ని పరిసరాలు ఉంటాయి. ట్రెక్కింగ్ ప్రియులు ఒక్కసారైనా ఇక్కడికి రావాల్సిందే.

## వేడుకలు, పండుగలు :-

ప్రతి సంవత్సరంలో శివరాత్రి, శ్రీరామనవమి, దత్త జయంతి, గురు పౌర్ణమి, జనవరి ఒకటవ తేదీన, సంక్రాంతి అనే అటువంటి దానితో ఇక్కడ ఆలయాలలో ఉత్సవాలు జరుగుతూ ఉంటాయి. శివరాత్రి రోజు దాని తరువాతి దినము అన్నదాన కార్యక్రమము నిర్వహించబడుతుంది. కేవలం శివరాత్రి రోజు 30 వేల మంది నుండి లక్షమంది వరకు చిన్న ప్రాంతమైనప్పటికీ కూడా జనాలు. భక్తులు తండోపతండాలుగా వస్తారు. ఇక్కడి ఆలయంలో ప్రతి సంవత్సరంలో శ్రీరామనవమి కళ్యాణోత్సవం, భద్రాచలంలో మాదిరిగా జరుగుతుంది. ఈ పండగకి కూడా 30,000 వరకు జనాలు వస్తారు. గవర్నరు గతంలో రాష్ట్ర మంత్రులందరూ దర్శించారు.



ఇది సిద్ధేశ్వర ఆలయంలోని శ్రీ రామాలయం.

ఈ చిత్రం లో కనిపిస్తున్న స్తంభం ఈ సిద్ధేశ్వర ఆలయం లోపల మనకు కనిపిస్తుంది.



అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి దుకాణాలు
లేకపోవడంతో ప్రతి పర్వదినాల్లో ఇక్కడికి వచ్చే భక్తుల
సౌకర్యార్థం దేవాలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.
ముఖ్యంగా శివరాత్రి, శ్రీరామనవమి వంటి పర్వదినాల్లో వచ్చే
లక్షలాది మంది భక్తులకు ఆహారం పెట్టి సంతృప్తులను చేస్తారు.

ఇక్కడ ఆలయ విశిష్టతలో ప్రతి సోమవారం కూడా
రుద్రాభిషేకం జరుగుతాయి. సోమవారము, శుక్రవారము, మరియు
ఆదివారము నాడు భక్తులు విశేష జనకంగా వస్తారు. అటువంటి
విశేషంగా ఈ దినాలలో పూజలు నిర్వహిస్తుంటారు.
గుట్టలో శివాలయం, ఆంజనేయస్వామి, సీతారామస్వామి ఆల-
-యంతో పాటు, గుట్టమీద జీవకోనేరు, పాలగుండం ఉన్నాయి.
గుహాలోపల శివాలయంలో సిద్ధేశ్వరుని విగ్రహం, లింగం ఉన్నాయి.
అందుకే ఇక్కడికి వచ్చే భక్తులకు ఈ ఆలయ దర్శనంతోనే రోజంతా
గడిచిపోతుంది.

ఇవి మన కాలంలో మన కళ్ళముందు మనకు అతి
దగ్గర్లో ఉన్న ఓ ప్రాశస్త్యమైన, అత్యంత ప్రముఖమైన ప్రసిద్ధ
పుణ్యక్షేత్రం ఈ సిద్ధులగుట్ట విశేషాలు. ఇన్నేళ్ళుగా మరుగునపడ్డ
ఈ క్షేత్రం ఇటీవల కాలంలోనే ప్రాచుర్యంలోకి వచ్చింది. జాతీయరహదారి
-కి కొద్ది దూరంలో ఉంది కాబట్టి సిద్ధులగుట్ట ఇప్పటికీ తన
ప్రాముఖ్యతను, ప్రాశస్త్యాన్ని నిలుపుకుందని, పురాతన ఆనవాళ్ళతో
అలరారుతోందని చెప్పుకోవచ్చు.

గుట్ట మీద నుండి చూస్తే క్రింద ఉన్న ఊరు, ఇండ్లు, పొలాలు, చెట్లు, చెరువులు అన్నీ చేయితిరిగిన చిత్రకారి గీసిన అందమైన ప్రకృతి. కొత్తగా ఇప్పుడు అయ్యప్ప మందిరాన్ని కూడా నిర్మించారు. ఇంకా చిన్న పిల్లలు ఆడుకోడానికి కూడా నిర్మించారు. గుట్టమీద ఓం వైపు పాదాలు గుర్తులు ఉంటాయి. నవనాథ క్షేత్ర పాలకుడు ఆంజనేయుడు. అందరికీ ముందు భాగంలోనే ఆయన దర్శనం మనకు లభిస్తుంది. వారితో పాటు ద్వారా పాలకులుగా నంది, భృంగి దర్శనమిస్తాయి. సమస్త దేవతామూర్తులు కొలువైన ప్రదేశం ఈ సిద్ధుల గుట్ట. శివుడు, ఆంజనేయుడుతో పాటు వీరభద్రుడు ఋష్యగవలి, అన్నపూర్ణదేవి కనిపిస్తారు. మొదట్లోనే పెద్దమ్మ గుడి కనిపిస్తుంది. ఇంటువాగులో దేవాలయంలో (నా మాళిక పురోత్తమ అమ్మవారి ఆలయం. అయ్యప్ప ఆలయం. రామాలయం ఇక్కడ కనిపిస్తాయి. లోనికి రాగానే కాలభైరవస్వామి మనకు ఆలయ ప్రాకారంలో ఉన్నటువంటి దక్షిణ దిశగా మనకు శ్రీ వెంకటేశ్వర ఆలయం ద్వారం కనిపిస్తుంది.

ఈ గుట్ట క్రింద ఇంకొక హనుమాన్ మందిరాలు. మరియు శ్రీసాయి బాబా మందిరాలు కనిపిస్తాయి.

